క్లుప్తంగా

దాశరథి శత జయంతి



బాన్సువాడ: కవి యోధుడు దాశరథి కృష్ణమాచార్య శత జయంతిని పురస్కరించుకుని సోమవారం ఢిల్లీలో అధికార నివాసంలో కృష్ణమాచార్య చిత్రపటానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దాశరథి కృష్ణమాచార్య గురించి సీఎం వివరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

అభినందనలు



కామారెడ్డి అర్బన్: ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ రమేష్ చైతన్యను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అభినందించారు. మోటివేట ర్‌గా శిక్షణ పొందినందున భవిష్యత్తులో నిర్వహించే అవగాహన సదస్సుల్లో తన సేవల వినియోగించుకోవాలని కలెక్టర్‌ను రమేష్ చైతన్య కోరారు. విద్యార్థులు, యువత సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండాలని, చిన్న చిన్న కష్టాలు వచ్చినపుడు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఆత్మహత్యలు లేని సమాజం కోసం తాను పాటు పడతానని మోటివేటర్ రమేష్ చైతన్య అన్నారు.

56వ సారి రక్తదానం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణానికి చెందిన సౌమ్య అనే మహిళ డెంగీ వ్యాధితో నిజామాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతుండగా.. అవసరమైన ఓ నెగిటివ్ ప్లేట్ లెట్స్‌ను కామారెడ్డి రక్తదాతల సమూహం ఉపాధ్యక్షుడు కిరణ్ అందజేశారు. కిరణ్ ఇప్పటికి 56 సార్లు రక్తదానం చేశారని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం.రాజన్న, సమన్వయకర్త బాలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకోసం ఉద్యమించాలి

కామారెడ్డి అర్బన్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఉద్యమించాలని మాదిగ రాజకీయ పోరాట సమితి(ఎమ్మార్పీస్) వ్యవస్థాపకులు రమేష్ మాదిగ అన్నారు. రమేష్ మాదిగ సోమవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఎస్సీ వర్గీకరణ కోసం జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే మహాధర్నాకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.బాగయ్యలు వెంట ఉన్నారు.

డాక్టరేట్ పట్టా ప్రదానం



భిక్కనూరు: సౌత్‌క్యాంపస్ సోషల్ వర్కు విభాగంలో పరిశోధక విద్యార్థి జే. స్రవంతికి డాక్టరేట్ పట్టాను సోమవారం ప్రదానం చేశారు. సౌత్‌క్యాంపస్ అధ్యాపకుడు డాక్టర్ విజయకుమార్‌శర్మ నేతృత్వంలో కామారెడ్డి జిల్లాలో పోక్సో చట్టంపైన కౌమార దశలో ఉన్న బాలబాలికల అవగాహన స్థాయిని అధ్యయనం చేయడం అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. ఆమె పరిశోధించిన అంశంపై రూపొందించిన విషయంపై ప్రొఫెసర్ చంద్రశేఖర్ ఎక్స్‌టర్నల్‌గా వ్యవహరించి డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్రవంతిని సౌత్‌క్యాంపస్ అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

శివాజీ ఫౌండేషన్ చేయూత



బీబీపేట: బీబీపేట మండల కేంద్రానికి చెందిన బ్యాగరి నర్సింలు ఇటీవల మృతి చెందాడు. నర్సింలు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ సభ్యులు సోమవారం ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను అందించారు. బాధితులు ఫౌండేషన్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నుంచి శనివారం వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు హిమబిందు వెల్లడించారు. గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలు సేకరించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఇంటింటికి వెళ్లి జ్వర, లార్వా సర్వేలు నిర్వహించి విషజ్వరాలు, డెంగ్యూ వాధి నివారణ గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.



బీర్కూర్ తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



నస్రుల్లాబాద్‌లో..

బీసీ డిక్లరేషన్ అమలు చేయండి



బాన్సువాడలో తహసీల్దార్ వరప్రసాద్‌కు వినతి



భిక్కనూరులో తహసీల్దార్ శివప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్:ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నాలు చేసి అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో కామారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని, కానీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోపే కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని చెప్పారు.వారం రోజుల్లో బీసీ డిక్లరేషన్ పాటు మిగిలిన హామీలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



ఎల్లారెడ్డిలో..



మద్నూర్‌లో..



బీబీపేటలో ..



రాజంపేటలో..



పాల్వంచలో..



దోమకొండలో..



కామారెడ్డి తహసీల్ కార్యాలయ ఏడీ నర్సింహారెడ్డికి వినతి పత్రం



తాడ్వాయిలో..

రుణమాఫీ పేరిట సంబురాలు సిగ్గుచేటు

భిక్కనూరు: రైతులు సంబురాల్లో పాల్గొనపోయినా కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకోవడం సిగ్గుచేటని సింగిల్ విండో అధ్యక్షులు నల్లవెల్లి అశోక్, నాగార్తి భూంరెడ్డి, వలకొండ వెంకట్‌రెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, తిరుపతిగౌడ్‌లు అన్నారు. సోమవారం భిక్కనూరు మండల కేంద్రంలో వారు మాట్లాడారు. కామారెడ్డి నియోజకవర్గంలో 13 సింగిల్ విండోల్లో రూ.లక్ష లోపు బకాయి ఉన్న రైతులు 13,972 మంది ఉండగా 2,974 మందికి మాత్రమే ప్రభుత్వం మాఫీ ప్రకటించిందని ఇంకా 10వేల 998 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉన్నప్పటికి సంబురాలు చేసుకోవడం శోచనీయమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు.



మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు

సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎమ్మెల్యేతో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్‌రెడ్డి

రాజంపేట: మండలంలోని బస్వన్నపల్లి, ఆర్గొండ, గుండారం, కొండాపూర్‌తోపాటు తండాల అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిసి మండలంలోని రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, డ్రైనేజీల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో పర్బన్న

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఎడ తెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో పర్బన్న సూచించారు. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వర్షపు నీరు నిలవకుండా చూడాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. వర్షాకాలంలో చేపట్టే ప్లాంటేషన్ ప్రక్రియపై ఫీల్డ్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి



కామారెడ్డి రూరల్: కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ కామారెడ్డి డివిజన్ మానిటరింగ్ కో-ఆర్డినేటర్ ఎస్ రాణి, సీసీ వంశీకృష్ణలు సూచించారు. సోమవారం క్యాసంపల్లి, నర్సన్నపల్లి గ్రామాల్లోని జెడ్పీహెచ్‌ఎస్‌లలో చదువుతున్న వారికి కౌమార దశ శిక్షణలో భాగంగా కౌమార దశలో జరిగే మార్పులు, శారీరక, మానసిక, సామాజిక మార్పులు , వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. క్యాసంపల్లి హెచ్‌ఎం గీత, నర్సన్నపల్లి హెచ్‌ఎం మేరి వర్ధనమ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో కమిటీలను ఏర్పాటు చేశారు.

ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయాలి

- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్



మాట్లాడుతున్న అనిల్

ఎల్లారెడ్డి రూరల్: రాష్ట్రంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పూర్వ ప్రాథమిక పాఠశాలల కోసం ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక గదిని కేటాయించి ఒక ఉపాధ్యాయుడిని విద్యాబోధనకు ప్రత్యేకంగా నియమించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లను భోజన ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరారు.

లింగంపల్లిలో కంటి పరీక్షలు



లింగంపేట(ఎల్లారెడ్డి):లింగంపల్లి(ఖుర్దు)లో సోమవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ కంటి ఆస్పత్రి(బాన్సువాడ) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణుడు హరికిషన్‌రావు పరీక్షలు చేశారు. 54 మందికి పరీక్షలు చేయగా 12 మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ కోసం లయన్స్ కంటి ఆస్పత్రి(బాన్సువాడ)కి పంపినట్లు తెలిపారు. 17 మందికి దృష్టిలోపం ఉండడంతో వారికి కంటి అద్దాలు రెఫర్ చేశారు. పలువురికి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సిబ్బంది రమేశ్, రాజమణి, శ్రావణి, రాణి, స్వరూప పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పని సరి

బాన్సువాడ : ప్రభుత్వ ఉద్యోగికి తప్పనిసరిగా బదిలీ ఉంటుందని బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్ అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ డోంగ్లీ తహసీల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను ఆర్డీవో సన్మానించారు.

తొలి పోస్టింగ్ ఎంతో సంతృప్తినిచ్చింది

భిక్కనూరు: పంచాయతీ కార్యదర్శిగా తొలి పోస్టింగ్ ఎంతో సంతృప్తినిచ్చిందని సిద్దరామేశ్వరనగర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న సౌజన్య అన్నారు. సోమవారం ఆమెను గ్రామంలోని బీజేపీ కార్యకర్తలు శాలువా, మెమెంటోతో సత్కరించారు. బీజేపీ నేతలు పుట్ట నాగభూషణం, బత్తుల ఆనంద్, హరిందర్, పాల్గొన్నారు.

సమాచార హక్కుపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎంఏ సలీం

ఎల్లారెడ్డి: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో సమాచార హక్కుపై సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శోభన్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంఏ.సలీం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధంలాంటిదని, సమాచార హక్కు చట్టంపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగిఉండాలని తెలిపారు. కమిటీ జోనల్ కార్యదర్శి లెగ్గల రాజు, కమిటీ జిల్లా సలహాదారు లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కౌలుకు చుక్కాపూర్ ఆలయ భూములు

మాచారెడ్డి: చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భూములు మూడెకరాలను కౌలుకు ఇవ్వడానికి సోమవారం ఆలయంలో వేలం నిర్వహించారు. గ్రామస్తులు పాల్వంచ ఎల్లయ్య, గడ్డం రాజిరెడ్డి, జే.సత్యం రెడ్డి, ఎం.కిష్టారెడ్డి ఆలయ భూములను కౌలుకు చేయడానికి ముందుకు వచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు ఉన్నారు.

నత్తనడకన బ్రిడ్జి నిర్మాణం



గంగమ్మ వాగు నీటి ప్రవాహంలో ఆందోళనకు దిగిన బీఆర్‌ఎస్ నాయకులు

- బీఆర్‌ఎస్ నేతల ఆరోపణ
- గంగమ్మ వాగులో ఆందోళన

రామారెడ్డి: మండల కేంద్రం సమీపంలోని గంగమ్మ వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపిస్తూ రామారెడ్డి మండల బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఆందోళనకు దిగారు. కామారెడ్డి–రామారెడ్డి రోడ్డు మార్గం పూర్తిగా బంద్ కావడంతో ఆందోళనకు గ్రామస్తులు కూడా సహకరించారు. ఆదివారం కురిసిన చిన్న వర్షానికే కామారెడ్డి– రామారెడ్డి మధ్య రాకపోకలు నిలిచిపోయాయని, పెద్ద వర్షాలు వస్తే రామారెడ్డి మీదుగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. ప్రతి రోజు 18 గ్రామాల ప్రజలు వెళ్తారని వారందరూ తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంటనే స్పందించి పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని మాజీ ఎంపీపీ దశరథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయకుంటే కలెక్టర్, ఆర్‌అండ్‌బీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. మాజీ సర్పంచులు రాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్, నేతలు నారాయణ రెడ్డి పడిగెల శ్రీనివాస్ గుప్తా, కుడేల్లి బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

బోర్లంక్యాంపులో ప్రత్యేక వైద్య శిబిరం



బోర్లంక్యాంపులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం



ప్రజలకు సూచనలిస్తున్న అధికారులు

- చికున్ గున్యా విజృంభన కథనంతో కదిలిన యంత్రాంగం
- జ్వరపీడితుల రక్త నమూనాల సేకరణ

సాక్షి ఎఫెక్ట్..

బాన్సువాడ రూరల్: బోర్లంక్యాంపులో చికున్‌గున్యా విజృంభణ శీర్షికన సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం జీపీ ఆవరణలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరం కీళ్ల, ఒళ్ల నొప్పులతో బాధపడుతున్న పలువురి రక్తనమునాలు సేకరించి పరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి పంపించారు. కామారెడ్డి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలోని పలువీధుల్లో పర్యటించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మురికి కాలువల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. హెచ్‌ఈవో సాయిలు, వైద్య సిబ్బంది రామచందర్, హిమబిందు, శివయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

గుంత చుట్టూ కట్టెలు



రహదారిపై గుంతలను గమనించేందుకు కట్టిన ఎర్రటి రిబ్బన్

మద్నూర్(జుక్కల్): డోంగ్లీ మండలంలోని దోతి గ్రామ సమీ పంలో మద్నూర్, బిచ్కుందకు వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంత చుట్టూ సోమవారం గ్రామ పంచాయతీ సిబ్బంది కట్టెలు కట్టి వాటికి ఎర్ర రిబ్బన్‌లు కట్టా రు. ఈ నెల 16న సాక్షి దినపత్రికలో 'వామ్మో గుంత' అనే వార్తకు అధికారులు స్పందించారు. గుంతను వాహనదారులు గమ నించే విధంగా చర్యలు చేపట్టారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గుంతలను పరిశీలించి త్వరలో పూడ్చివేస్తామన్నారు.

మళ్లీ కూలిన సీలింగ్



మద్నూర్(జుక్కల్): నాలుగు రోజుల క్రితమే ఎస్టీవో కార్యాలయంలో కొంత సీలింగ్ కూలింది. మళ్లీ సోమవారం కార్యాలయంలోని సీలింగ్ మొత్తం కూలిపోవడంతో ఫర్నిచర్, ఫైళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసమయ్యాయి. ఎన్నో ఏళ్లుగా ఎస్టీవో కార్యాలయ స్లాబ్ ఊరుస్తుండటం.. మూడు రోజులుగా భారీ వర్షం కురవడంతో సీలింగ్ కూలిపోయిందని సిబ్బంది తెలిపారు. విధులు నిర్వహించాలంటే భయంగా ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి



ఎల్లారెడ్డి రూరల్: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లో నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం పెట్టాలని బీఎస్పీ మండల నాయకులు సోమవారం తహసీల్ కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం మార్కెట్లో కూరగాయల ధరలు పెరిగాయన్న కారణంతో హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని వారు తెలిపారు. అధికారుల ఈ విషయమై పర్యవేక్షించి హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు మర్ల సాయిబాబా పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ముగిసిన మహంకాళి ఉత్సవాలు



దోమకొండ: మండల కేంద్రంలో జరుగుతున్న మహంకాళి బోనాల ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చీరలను ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేలం పాట వేశారు. ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సిద్దారెడ్డి, పాలకుర్తి శేఖర్, రాజిరెడ్డి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచముఖ శివాలయంలో రుద్రాభిషేకం



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని నెమ్లి గ్రామంలో గల పంచముఖ శివాలయంలో సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ ధర్మకర్త ఎన్ఆర్ఐ పట్లోళ్ల మోహన్ రెడ్డితో అభిషేక కార్యక్రమాలను చేయించారు. ఆయన వెంట భక్తులు, ఆలయ కమిటీ సభ్యులున్నారు.